# శ్రీరామాయణం

శ్రీరమణ



ప్రచురణ

VVIT

VASIREDDY VENKATADRI
INSTITUTE OF TECHNOLOGY

# SRIRAMAYANAM

*Sriramana*

© Writer

Published by
**VVIT**
Namburu, Guntur Dt.

VVIT Book Series No. 1

First Print by VVIT
**April 2019**

Copies
**1000**

Cover Painting
**R. Giridhar Gowd**
9652139668

Inner Illustrations
**Bapu**

Cover Design
**Setlem Chandra Mohan**
94404 59194

₹ **150.00**

Sole Distribution
**Sahithi Prachuranalu**
33-22-2, Chandram Building
C.R. Road, Chuttugunta, Vijayawada-4
Ph : 0866-2436642 / 43
sahithi.vja@gmail.com

Printing
**Sri Sri Printers**
Vijayawada



# శ్రీరామకథాక్రమం


రాజుగారి అబ్బాయి 07
1. శివధనువు 15
2. మంథర 18
3. వెడలెను కోదండపాణి 20
4. గంగకు అద్దరి 22
5. భరత ప్రతిజ్ఞ 24
6. సతీ అనసూయ 26
7. జటాయువు 28
8. మాయలేడి 30
9. సీతాపహరణం 32
10. లంకలో సీత 34
11. జటాయు మరణం 36
12. శబరి 38
13. ఋష్యమూక పర్వతం 41
14. సుగ్రీవమైత్రి 43
15. వాలి సుగ్రీవులు 46
16. బలపరీక్ష 48
17. వాలి సుగ్రీవుల పోరు 50
18. వాలి వధ 52
19. సుగ్రీవ పట్టాభిషేకం 55
20. కర్తవ్యబోధ 58
21. తార లౌక్యం 61
22. కార్యోన్ముఖులు 64
23. తూర్పుదిక్కు 66
24. దక్షిణదిక్కు 68
25. పడమర 70
26. ఉత్తరదిక్కు 72
27. మహెూత్సాహం 74
28. చిత్రగుహ 76
29. స్వయంప్రభ 78
30. నైరాశ్యం 80
31. సంపాతి 82
82. నిశాకరుడు 84
33. సీతజాడ 86
34. హనుమంతునికథ 88
35. త్రివిక్రముడు 90
36. మహాసంకల్పం 92
37. లంకాయానం 94
38. సింహిక 96
39. గమ్యం 99
40. లంకాప్రవేశం 101
41. భువికి దిగిన స్వర్గం 103
42. పుష్పకవిమానం 105
43. నిర్వేదం 107
44. అశోకవనం 109
45. జానకిజాడ 111
46. రావణ సంవాదం 113
47. గడ్డిపోచ 115
48. ధాన్యమాలి 117
49. రాముడు రాడేమి? 119
50. త్రిజట కల 121
51. చూచాడు సీతను 123
52. రామదూత 125
53. ఉంగరం 127
54. చూడామణి 129

55. విధ్వంసం 132
56. అక్షకుమారుడు 134
57. బ్రహ్మాస్త్రం 136
58. హితబోధ 138
59. లంకాదహనం 140
60. విజయగర్జన 142
61. మధువనం 144
62. దృష్టాన్‌దేవి 146
63. యుద్ధసన్నాహం 148
64. యుద్ధయాత్ర 150
65. అద్దరి - ఇద్దరి 152
66. హితబోధ 154
67. కుంభకర్ణుడు 156
68. వాదోపవాదాలు 158
69. శరణు 161
70. మీమాంస 163
71. అభయం 165
72. అభిషేకం 167
73. ప్రభంజనం 169
74. వారధి 171
75. రామసేతు 173
76. గూఢచర్యం 176
77. బలసంపద 178
78. గరుడవ్యూహం 180
79. రాక్షసమాయ 182
80. సరమ 184
81. మాల్యవంతుడు 186
82. యుద్ధవ్యూహం 188
83. రాయబారం 190
84. యుద్ధారంభం 192
85. యుద్ధకాండ 194
86. నాగపాశం 196
87. ఆశాకిరణం 198
88. ధూమ్రాక్షుడు 200
89. రాక్షసయోధులు 202
90. ప్రహస్తుడు 204
91. రాజు వెడలె 206
92. విచిత్ర విన్యాసాలు 208
93. హనుమద్వాహనం 210
94. శాపగ్రస్తుడు 213
95. కుంభకర్ణుడు 215
96. బ్రహ్మదేవుని శాపం 218
97. హితవచనం 220
98. వీడ్కోలు 222
99. మహాకాయుడు 224
100. మూర్ఛలో కపివీరులు 226
101. రామరంగప్రవేశం 228
102. మహావీరుని మరణం 231
103. రావణపుత్రులు 233
104. అంగదపాత్ర 235
105. అతికాయుడు 237
106. లక్ష్మణవిజయం 239
107. ఇంద్రజిత్తు 240
108. దండయాత్ర 243
109. రామబాణం 246
110. మకరాక్షుడు 249
111. నికుంబిల 252
112. పుత్రశోకం 254
113. రామరావణ యుద్ధం 256
114. అగ్నిపరీక్ష 259
115. విజయరాముడు 262
116. పట్టాభిరాముడు 266

# శివధనువు

పదిపదారేళ్ళ అలరాచ పడుచువారు రామలక్ష్మణులు. విశ్వామిత్రుని వెంట నడుస్తున్నారు. సుగంధభరితంగా చల్లని గాలి వీస్తోంది. రాముని ముంగురులు విశాలమైన నుదుటిపై కదలాడుతున్నాయి. విశ్వామిత్రుడు గర్వంగా అడుగులు వేస్తున్నాడు. అశ్వనీ దేవతలవలె రామలక్ష్మణులు ఆ రాణ్ముునిని అనుసరిస్తున్నా, వారిని వెంటబెట్టుకొని పోవడం పుణ్యఫలం అని విశ్వామిత్రుడు మురిసిపోయాడు. ముగ్గురూ సరయూ నదీతీరం చేరి, ఆ రాత్రి అక్కడే విశ్రమించారు. విశ్వామిత్రుడు రాముడికి మేల్కొలుపులు పలికాడు. అతిబల, మహాబల అనే విద్యలను రాకుమారులకు ధారపోశాడు. “ఒకప్పుడు జనావాసంగా పచ్చపచ్చగా వున్న ఈ ప్రాంతమంతా నిర్జనంగా మారడానికి – తాటక అనే యక్షిణి కారణం. మారీచుడు యీ యక్షిణి కుమారుడు...” అని చెబుతూ వుండగానే, నరవాసనకు తాటక రానే వచ్చింది. విశ్వామిత్రుని ఆధ్వర్యంలో తాటక సంహారం చేశాడు రాముడు. తరువాత దండచక్ర, ధర్మచక్ర, కాలచక్ర, విష్ణుచక్ర లాంటి అనేక శక్తిసంపన్నమైన అస్త్రాలను ఉపదేశించాడు ముని. విశ్వామిత్రుని సంకల్ప సారథ్యాలలో సిద్ధాశ్రమంలో యాగాన్ని తలపెట్టారు. రామలక్ష్మణులతో, విశ్వామిత్రుడు ఆశ్రమం చేరాడు. అందరూ అభివాదం చేశారు. ఆరు రోజుల క్రతువు ఆరంభమైంది. రామలక్ష్మణులు అప్రమత్తులై కళ్లలో వత్తులు వేసుకుని యాగరక్షణ సాగిస్తున్నారు. క్రతువు సమాప్తి కానున్న సమయానికి మారీచ సుబాహులు, తమ రాక్షస సేనతో యాగశాలపై దండెత్తారు. రాముడు శక్తివంతమైన అస్త్రాలతో వారిని తరిమికొట్టాడు. యజ్ఞం పరిసమాప్తమైంది.

మిథిలానగరాధీశుడు జనకుడు యాగాన్ని నిర్వహిస్తున్నాడు. యాగ సందర్శనార్థం వెళుతూ విశ్వామిత్రుడు రామలక్ష్మణులను కూడా వెంట తీసుకువెళ్ళాడు. మార్గంలో అలసట తెలియకుండా వుండడానికి విశ్వామిత్రుడు



# మంథర

అయోధ్యా నగరం సందడిగా వుంది. ఎటు చూసినా ఉత్సవ సంరంభం నెలకొని వుంది. అందరి ముఖాలు ఆనందంలో వెలిగిపోతున్నాయి. రఘువంశ మూలపురుషుడు సూర్యభగవానుడు నూతన కాంతులు ప్రసరిస్తున్నాడు. మరునాడు రామచంద్రునికి యువరాజ పట్టాభిషేకం! మంథర కైకేయికి ఆంతరంగికపరిచారిక. పైగా అరణంగా తన పుట్టింటి నుంచి వచ్చిన మనిషి. రామపట్టాభిషేకం మాట వినగానే మంథర కైకమందిరానికి పరుగు పరుగున చేరింది. “ఒక పక్కన కొంపలు తగలబడుతుంటే నిశ్చింతగా నిద్ర పోతున్నావా తల్లీ” అని బావురుమంది. మంథర ముఖం కందగడ్డలా వుంది. కళ్ల వెంట రోషబాష్పాలు రాలుతున్నాయి. కైక కేమీ బోధపడలేదు. సంగతేమిటో చెప్పి ఏడ్వమంది. “ఇంకేం జరగాలి? నీ సుఖమే నా భాగ్యంగా బతికేదాన్ని. తెల్లవారితే రాముడు అయోధ్యకు రాజు కాబోతున్నాడు. ఆఘమేఘాల మీద మహారాజు ఏర్పాట్లు చేయిస్తున్నాడు. ముహూర్తం కూడా ఆయనే స్వయంగా పెట్టారట!” ఆ మాటలు వినగానే కైక నిలువెల్లా సంతోషంతో పొంగిపోయింది. “మంథరా పొద్దుటే యింతటి చల్లని కబురు చెప్పినందుకు నిన్ను ఎలా సంతోషపెట్టాలో తెలియడంలేదు” అంటూ మెడలోంచి మంచి ముత్యాల సరం తీసి యివ్వబోయింది. మంథర దానిని విసిరి కొట్టింది. రాముడు సింహాసనం ఎక్కితే భరతుడి గతి ఏమిటో ఆలోచించవుంది. రాజమాతకు లోబడి జీవితం వెళ్లబుచ్చాలని చెప్పింది.

“నాకు రాముడైనా, భరతుడైనా ఒకటే. పైగా రాముడంటేనే ఎక్కువ ప్రాణం” అంది కైక. మంథర పూనకం వచ్చినదానిలా గోడుగోడున రోదిస్తూ, బోధిస్తూ కైకను రెచ్చగొడుతోంది. “పరమశత్రువైన కౌసల్య రాజమాత అవుతుంది. లక్ష్మణుడు ఎపుడూ రాముడి నీడలోనే వుంటాడు. రాజ్యం విషయంలో భరతుడొక్కడే రాముడికి శత్రువు. అందుకే, ఒక పథకం ప్రకారం నీ కొడుకుని దూరంగా పంపి హడావిడిగా యీ పట్టాభిషేకం పూర్తి చేస్తున్నారు. మిగిలినవారంతా ఒక్కటి. నువ్వు, నీ కొడుకు మాత్రమే వేరు. పిచ్చితల్లీ! నీకు అభంశుభం తెలియదు. రేపు రాముడు అభిషిక్తుడు

# భరత ప్రతిజ్ఞ

**సీ**తారామలక్ష్మణులు లేని రథం సుమంత్రుని సారథ్యంలో అయోధ్య చేరింది. అయోధ్య వాసులంతా మా రాముడేడని నిలదీశారు. సుమంత్రుడు తలదించుకుని, చెమ్మగిల్లిన నయనాలతో కోటలో అడుగుపెట్టాడు. శోకతప్తుడై జీవచ్ఛవంలా వున్న దశరథునికి అభివాదం చేశాడు. కొద్దిగా తేరుకుని "సుమంత్రా! ఏమి జరిగిందో, నా రాముడు ఏమన్నాడో సవిస్తరంగా చెప్పు" అన్నాడు మహారాజు. "ప్రభూ! ముందుగా మీ పాదాలకు అభివాదాలు అందించి, అంతఃపుర స్త్రీల క్షేమమూ, తన తల్లి క్షేమము అడిగినట్లు చెప్పమన్నాడు. భరతుని రాజుగా అంగీకరించి, ఆయన శ్రేయస్సు కాంక్షించమని తన తల్లికి విన్నవించమన్నాడు. భరతునికి రెండు మాటలు చెప్పమన్నాడు. ఇక్ష్వాకు వంశ మర్యాదలను పాటిస్తూ తండ్రినీ, మాతృమూర్తులనూ సముచితంగా గౌరవించుకోమన్నాడు. లక్ష్మణుడు కోపంతో కోడెత్రాచులా బుసలుకొడుతున్నాడు. జానకీదేవి కన్నీరు విడవడం తప్ప మరేమీ మాట్లాడలేదు. రాముడు సీతాలక్ష్మణ సహితంగా భరద్వాజాశ్రమం చేరినట్లు మాత్రం తెలుసుకున్నాను" అని వివరించాడు సుమంత్రుడు. ఇంకా రాముడు లేని రాజ్యంలో ప్రకృతి సైతం కళావిహీనంగా వుందన్నాడు. పక్షులు సైతం కిలకిలారావాలు చేయక మౌనముద్ర ధరించాయన్నాడు. అయోధ్యలో ప్రతి యిల్లూ శోకగృహంలా వుందన్నాడు. సుమంత్రుని మాటలు వింటూనే దశరథుడు రోదిస్తూ, మూర్ఛిల్లాడు. హంసతూలికాతల్పాలమీద మంగళగీతాలు వింటూ నిద్రించి, వైతాళికగానాలతో మేల్కొనవలసిన సీతారాములు సింహ, వ్యాఘ్ర గర్జనల మధ్య గడుపవలసి వచ్చింది. "నా రాముడు నరశార్దూలం. తన రాజ్యం తనే సంపాదించుకోగలడు." కౌసల్యాదేవి నిష్ఠురవాక్యాలు భవనంలో ప్రతిధ్వనిస్తున్నాయి. దశరథుడు "మహారాణీ! ఇప్పటికే నా గుండె అవిశిపోయి వుంది. మళ్లీ శూలాల వంటి నీ మాటలతో హింసించకు" అని వేడుకున్నాడు. అందుకు కౌసల్య భర్తను వూరడించి తన తప్పును మన్నించమని వేడుకుంది. దశరథుడు కొంచెం తేరుకున్నాడు. రాత్రి బాగా పొద్దుపోయింది. కౌసల్యను దగ్గరగా కూర్చుండబెట్టుకుని "కోసల రాజపుత్రీ! మనం చేసిన మంచి చెడ్డల కర్మఫలం మనం అనుభవించక తప్పదు. మామిడిచెట్టు నరికి, మోదుగచెట్టు నాటి దాని పువ్వులు చూసి

# జటాయు మరణం

**రా**ముడు వదిలిన బాణానికి, రాముని గొంతుతో ఆర్తనాదం చేసి పడిపోయాడు మారీచుడు. రాముడి మనసు శంకతో జంకింది. ఇది రాక్షసమాయ అని అర్థమైంది. వడివడిగా ఆశ్రమం వైపు అడుగులు వేస్తున్నాడు రాముడు. ఎదురుగా వస్తున్న లక్ష్మణుని చూసి "అనుకున్నంతా అయింది" అని హతాశుడైనాడు. అక్కడి పశుపక్ష్యాదులు దీనవదనాలతో, ఆర్తస్వరాలతో నిస్తేజంగా కనిపిస్తున్నాయి. లక్ష్మణుడు సమీపించగానే "తమ్ముడూ! వదినను వదలి రావద్దంటే ఎందుకు వచ్చావు? ఈ రాక్షసగణం ఆమెను కబళించక వదులుతుందా? ఈ జంతువుల వాలకాన్ని, పక్షుల కూతలను గమనిస్తుంటే నాకేదో సందేహంగా వుంది. ఇంతకూ సీత క్షేమమే కదా. అసలక్కడ ఏమి జరిగింది" అంటూ ఆత్రుతగా నిలదీశాడు రాముడు. లక్ష్మణుడు శిలాప్రతిమలా నిలబడ్డాడు. "లక్ష్మణా! వద్దు వద్దంటున్నా సీత యీ అరణ్యానికి నా వెంట వచ్చింది. నిజం చెప్పు. సీత ప్రాణాలతో క్షేమంగా ఆశ్రమంలో వుందంటేనే వస్తాను. లేదంటే – నేనిప్పుడే ప్రాణత్యాగం చేస్తాను. పర్ణశాల ముందు సీత నాకు స్వాగతం పలకకపోతే నా ప్రాణాలు నిలవవు" అంటూ మౌనం దాల్చిన లక్ష్మణుని జవాబుకి ఎదురు చూడక ఆశ్రమం వైపు నడిచాడు రాముడు. అక్కడ అంతా శూన్యంగా వుంది. రాముడి ధైర్యం కంటనీరై, నేలకు జారింది. "లక్ష్మణా! నిన్ను నమ్మి, నీకు అప్పగించి వెళ్లాను. నువ్వెందుకు యిలా చేశావు? అసలు ఏమి జరిగిందో చెప్పు" అన్నాడు గద్గదస్వరంతో.

"అన్నా! నాకై నేను రాలేదు. ఆ రాక్షసుడి ఆర్తనాదం చెవిన పడగానే, సీతమ్మ నా అరికాళ్లకింద మంటలు పెట్టి నన్ను తరిమింది. ఎన్ని చెప్పినా, ఎంతగా అనునయించినా వింటేనా? నాలో పాపపు తలంపు వుందనీ, నేనూ భరతుడు కలిసి కుట్రపన్నామనీ, అనరాని మాటలతో నా మనసుని తూట్లు చేసింది. ఇక ఆ శూలాలకు ఎదురు నిలవలేక..." అంటూ లక్ష్మణుడు కళ్లు వొత్తుకున్నాడు. రాముడు సత్తువ కోల్పోయి కూలబడ్డాడు. కొంత సేపటికి తెప్పరిల్లి, ఆశ్రమం చుట్టూ కలయ తిరిగాడు. పరిసర ప్రకృతి అంతా చైతన్యరహితంగా కనిపించింది.

# సుగ్రీవ మైత్రి

**"త**మ్ముడూ! ఆడబోయిన తీర్థం ఎదురైంది. మనం కలుసుకోవాలనుకుంటున్న సుగ్రీవుడు తన మంత్రిని పంపాడు. విన్నావుగా యితని మాటలు?" అని రాముడు అనగా లక్ష్మణుడు సందేహంగా చూశాడు. "ఈ బ్రహ్మచారి వేద వేదాంగాలు అధ్యయనం చేసినవాడని ఆ ధోరణిని బట్టి స్పష్టం అవుతోంది. మాటతీరుని బట్టి, వ్యాకరణంలో మహాపండితుడని అవగతమవుతోంది. అకారణంగా ముఖకవళికలు ప్రదర్శించకుండా, అనవసరమైన శబ్దం ఒక్కటి కూడా వాడకుండా, సూటిగా చెప్పవలసిన సంగతిని చెప్పాడు. అపరిచితులతో ఎలా మాట్లాడాలో, స్వజనంతో ఎలా మాట్లాడాలో తెలిసినవాడు. శాస్త్రం తెలిసిన సంభాషణాకుశలుడు. శబ్దం విలువ, దాని బరువు క్షుణ్ణంగా తెలిసినవాడు. తొట్రుపాటు లేకుండా, మధ్యమస్వరంలో మాట్లాడాడు, గమనించావా? ఇలాంటి వారి మాటలో గొప్పశక్తి వుంటుంది. అదొక అపురూపమైన కళ. అలాంటి విద్వాంసుణ్ణి మంత్రిగా కలిగిన రాజు సాధించలేనిది వుండదు. అందుకని, తమ్ముడూ! నువ్వు యీ మంత్రివర్యునితో మాట్లాడు" అని లక్ష్మణునికి సలహా యిచ్చాడు. లక్ష్మణుడు అన్నగారి ఆజ్ఞను శిరసావహించి, సచివుని సమీపించాడు. "మహావిద్వాంసుడా! మీ రాజు సుగ్రీవుని గురించి విన్నాము. ఆయన కోసమే యిటు వస్తున్నాము. ఆయన మా సఖ్యం కోరుతుంటే, మేము ఆయన చెలిమి వాంఛిస్తున్నాము" అంటూ తమ పేర్లు చెప్పాడు లక్ష్మణుడు. హనుమంతుని మనసు ఆనందంతో వుప్పొంగింది. వీరి అండదండలు వుంటే తన ప్రభువు తిరిగి రాజ్యాన్ని పొందగలడని హనుమకు గురి కుదిరింది.

"రామచంద్రా! అసలు మీరిద్దరూ యీ మహారణ్యానికి ఎందుకు వచ్చారు?" అని ప్రశ్నించాడు సవినయంగా హనుమంతుడు. వెంటనే లక్ష్మణుడు అందుకుని "వివరంగా నీకిప్పుడు చెప్పలేను. మేము దశరథరాజు కుమారులం. తండ్రిమాటకు కట్టుబడి అన్న రామభద్రుడు అడవులకు బయలుదేరాడు. ఈయనను వదలి

# కర్తవ్యబోధ

రాముడు కొండగుహ ముందున్న బండపై కూర్చున్నాడు. అక్కడ నుంచి కిష్కింధ కనిపిస్తోంది. అక్కడి పండగ సందడి వినిపిస్తోంది. ఆ కొండ మీద ఏ ఆకుని చూసినా, ఏ పువ్వుని చూసినా రాముని మనసులో సీత మెదలుతున్నది. అన్నగారి మనసెరిగిన లక్ష్మణుడు అనునయ వాక్యాలతో వోదార్చడానికి ప్రయత్నిస్తున్నాడు. "తమ్ముడూ! మనవల్ల ఉపకారం పొందిన సుగ్రీవుడు మనకు ప్రత్యుపకారం చెయ్యకుండా వుండడు. ఈ నాలుగుమాసాల వ్యవధిలో నదీజలాలు తేరుకుని స్వచ్ఛమవుతాయి. అలాగే, సుగ్రీవుడు కూడా స్థిమితపడి మన పనిమీద మనసు నిలుపుతాడు. సౌమిత్రీ! చూడు. సూర్యకిరణాల ద్వారా సముద్రజలాలు తాగిన నింగి పూర్ణగర్భిణిలా వుంది. మేఘాల మెట్ల మీదుగా సాగుతున్న సూర్యునికి, విరబూసిన పూలన్నీ అలంకారాలుగా అమిరాయి. మేఘాల చల్లదనం, అడపాతడపా పడుతున్న వానజల్లులు మట్టివాసనను రేపుతున్నాయి. మొగలి డొంకల మీదుగా వచ్చే గాలులు ప్రస్రవణగిరిని అభిషేకిస్తున్నాయి. తమ్ముడూ! గమనించావా? మేఘం జింకచర్మంగా, వర్షధారలే యజ్ఞోపవీతంగా యీ పర్వతాలు బ్రహ్మచారుల వలె వున్నారు. కొండగాలికి గుహలు చేస్తున్న నాదం, బ్రహ్మచారులు అధ్యయనవాద దీక్షలో నిమగ్నమైనట్టుంది. అదిగో, ఆ కరిమబ్బులో మెరుపు రావణుడు హరించిన వేళ సీత పెనుగులాటలా లేదూ?" అంటూ కనిపించే దృశ్యాలను వివరిస్తున్నాడు. "వాగులు వాననీటితో ప్రవహిస్తున్నాయి. అక్కడ భరతుడు వ్యవసాయ తరుణానికి కావల్సిన పనులు చేపట్టి వుంటాడు. సరయూనది వరదనీటితో పరవళ్లు తొక్కుతూ వుండి వుంటుంది" అని అయోధ్యని ఒకసారి జ్ఞప్తి చేసుకున్నాడు రాముడు.

ఇక కిష్కింధకు వస్తే – సుగ్రీవుడు రాజ్యభోగాలలో మునిగి తేలుతున్నాడు. రాచకార్యాలన్నీ మంత్రులకు వదిలేశాడు. పగలూ రాత్రి ఒక్క విధంగా గడుపుతున్న

# దక్షిణదిక్కు

సుగ్రీవుడు తన సేనాపతికి తూరుపు దిక్కున వున్న ప్రాంతాలను సమగ్రంగా వివరిస్తున్నాడు. "వైనతేయుని ఆవాసం దాటితే క్షీరోద సముద్రం, ఆ సముద్రగర్భంలో ఋష్యభపర్వతం కానవస్తుంది. దానిపై ఫలపుష్పాలతో విరాజిల్లే వృక్షాలు వుంటాయి. ఆ మహావృక్షాల నడుమ సుదర్శన సరోవరం దివ్యగంగతో అలరారుతూ వుంటుంది. ఆ సరోవరంలో రాజహంసలు హొయలొలుకుతూ, కలస్వనాలతో తీరుగాడుతూ వుంటాయి. ఆ తీరాలలో యక్ష, కిన్నెర, చారణులు విహరిస్తుంటారు. క్షీరోద సముద్రం అవతల మంచినీటి సముద్రం కనిపిస్తుంది. అందులోనే బడబాగ్ని సెగలు కక్కుతూ వుంటుంది. ఆ అగ్ని సూర్యుని ఆగ్రహం నుంచి పుట్టింది. బడబాగ్ని కారణంగా అక్కడి నీరు నిరంతరం ఆవిర్లు కక్కుతూ వుంటుంది. ఆ సముద్రానికి సరిగ్గా పదమూడు యోజనాల దూరం వుత్తరంగా విశాలమైన జాతరూప శిలాపర్వతం కంటపడుతుంది. దానిపై కాంతులు వెదజల్లుతూ, విశాల నేత్రాలుగల మహాసర్పం కదులుతూ వుంటుంది. వేయి పడగలతో వుండే ఆ మహాసర్పాన్ని అనంతుడిగా భావించి అందరూ అర్చిస్తారు. దాని పక్కనే బంగారు తాళవృక్షం. అదే తూరుపు సరిహద్దు.

హద్దును నిర్దేశిస్తూ అక్కడ ఉదయాచలం నిలచి వుంది. ఆ కొండ శిఖరం నూరు యోజనాల నిడివి కలిగి, ఆకాశాన్ని తాకుతూ వుంటుంది. ఆ కొండ నిండా తాల, తమాల, సాల వృక్షాలు మానులు కట్టి వుంటాయి. ఉదయాచలానికి యోజనం వెడల్పు, పది యోజనాల పొడవుగల అతిపెద్దశిఖరం వుంది. ఒకప్పుడు శ్రీమహావిష్ణువు మేరువుపై ఒక పాదం, సౌమనంపై మరో పాదం వుంచాడని చెబుతారు." సుగ్రీవుడు తడబాటు లేకుండా, అలా వర్ణించి చెబుతుంటే రామలక్ష్మణులు నిశ్చేష్టులై ఆసక్తిగా వింటున్నారు.

"జంబూ ద్వీపానికి ఉత్తరంగా కొంతదూరం వెళ్లి చూస్తే, ఉదయాచలంపై సూర్యుడు ప్రస్ఫుటంగా గోచరిస్తాడు. వాలఖిల్యాదులు యిక్కడే తపస్సులో వుంటారు. దానికి దగ్గరలోనే సుదర్శన ద్వీపం వుంది. ప్రజాపతి యీ అనంతసృష్టిని రూపకల్పన చేసినప్పుడు, మిగిలిన లోకాలకు వెళ్లడానికి తూరుపువైపునే ద్వారం ఏర్పాటు

# స్వయంప్రభ

స్వయంప్రభ హనుమంతుడికి తన కథ చెప్పింది. "నాయనా! విశ్వకర్మ మయుడి పేరు వినే వుంటావు. ఆ దానవుడు ఎన్నో సంవత్సరాలు దీక్షగా శ్రమించి దీనిని నిర్మించాడు. ఈ గుహ, దీని పరిసరాలు యింత కళాత్మకంగా రూపుదిద్దుకోవడానికి వెనుక విశ్వకర్మ తపస్సు వుంది. అయితే, ఆ సమయంలో మయుడు హేమ అనే అప్సరసను మోహించాడు. ఆమెతో సుఖభోగాలు అనుభవించాడు. ఆ సంగతి దేవేంద్రుని దృష్టికి వెళ్లింది. ఇంద్రుడు కోపోద్రిక్తుడై తన వజ్రాయుధంతో విశ్వకర్మను వధించాడు. హేమ బ్రహ్మను ఆశ్రయించగా, ఆయన యీ మహాప్రాసాదాన్ని యిందులోని భోగభాగ్యాలను ఆమెకు అనుగ్రహించాడు. ఇప్పుడు దీనికి అధిపతి హేమ.

నేను మేరుసావర్ణి మహర్షి కుమార్తెను. నా పేరు స్వయంప్రభ. అప్సరస హేమ నా ప్రాణనేస్తం. హేమ సమస్తకళలలో కోవిదురాలు. నృత్య గాన వాద్య విద్యలలో ఆమెకు ఆమే సాటి. హేమ తరచుగా గుహ వదలి విహారానికి వెళు తూ వస్తూ వుంటుంది. నేను మాత్రం ఎటూ కదలను. ఈ భవనాన్ని, పరిసరాలను, క్రీడాస్థలాలను, వనాలను కనిపెట్టుకు వుంటాను. ఇదీ నా కథ. ఇంతకూ వానర వీరుడిలా కనిపిస్తున్న నీవెవరు? అభేద్యమైన యీ అరణ్యంలోకి ఎలా వచ్చావు? దుస్సాధ్యమైన యీ బిలంలోకి ఎలా రాగలిగావు? ఇంత దూరం వచ్చావంటే నువ్వు సామాన్యుడవి కావు. నీ వాలకం చూస్తుంటే బాగా అలసిపోయినట్లున్నావు. ఇవిగో, ముందు యీ ఫలాలు భుజించి, స్వాదుజలాలు తాగండి" అంటూ స్వయంప్రభ అతిథి సత్కారాలు చేసింది. వాటిని హనుమంతుడు ఆస్వాదించి, సేద తీరి తన గురించి ఆమెకు వివరించాడు.

"అమ్మా! దశరథరాజు కొడుకు రాముడు. ఆయన తండ్రిమాటకు కట్టుబడి భార్య జానకితో, తమ్ముడు లక్ష్మణునితో అడవులకు వచ్చాడు. దండకారణ్యంలో

# హనుమంతుని కథ

వెనుతిరిగే సముద్రకెరటాలవలె, వారిలో వుప్పొంగిన ఆనందోత్సాహాలు ఒక్కసారిగా వెనుతిరిగాయి. వానరవీరులు దీనంగా అనంతాకాశమంత సముద్రాన్ని చూస్తూ నిలబడ్డారు. ఇంతలో యువరాజు అంగదుడు కలుగచేసుకుని “మహావీరులారా! ఎందుకు యిలా వున్నారు? మనకు దిగులెందుకు? పగపట్టిన పాము పసిపాపను కాటువేసినట్టు, దుఃఖం జీవకోటిని మింగివేస్తుంది. జీవుల సర్వశక్తియుక్తులనూ కుంగ దీస్తుంది. శోకం ఆవరిస్తే మనం దేనినీ సాధించలేము. సంకల్పాలను సఫలం చేసేది వుత్సాహం ఒక్కటే. నిరుత్సాహాన్ని వీడండి” అంటూ కపివీరులను చైతన్యపరిచాడు. అప్పటికే రాత్రి బాగా పొద్దు పోయింది. వారంతా నిద్రలోకి జోగారు.

సముద్రం మీంచి పొద్దు పొడిచింది. నిద్రలేచిన వీరులు మళ్లీ ఆలోచనలో పడ్డారు. “మహాయోధులారా! నూరు యోజనాల సముద్రాన్ని దాటి లంకలో అడుగు పెట్టాలి. అక్కడ జాగ్రత్తగా సీతకై గాలించి, ఆమెజాడతో తిరిగి రావాలి. మధ్యలో మజిలీలకు అవకాశం లేదు. ఒక్క వుదుటున వెళ్లాలి. మరి మీలో అంతటి శక్తిగల వారెవరో ముందుకు రండి. అతడే మనందరికీ ప్రాణదాత అవుతాడు. అతని వల్లనే తిరిగి ధైర్యంగా కిష్కింధకు మనం వెళ్లి, మన జీవితం సాగించగలం” అన్నాడు అంగదుడు. వానర వీరులలో ఏ మాత్రం చలనం లేదు. శిలాప్రతిమల వలె నిలబడి వున్నారు.

“పెద్దలారా! మీరు సామాన్యులు కారు. ఉత్తమవంశంలో పుట్టిన వీరులు. పరాక్రమ సంపన్నులు. గతంలో ఎన్నో సాధించి గౌరవ పురస్కారాలు పొందినవారు. మీలో యెవరెవరు ఎంతెంత దూరం ఏకబిగిన యీ సముద్రంపై వెళ్లగలరో చెప్పండి” అని అంగదుడు సవినయంగా మనవి చేశాడు. “నేను పది యోజనాలు అవలీలగా వెళ్లగలను” అన్నాడు గజవీరుడు. గవాక్షుడు “నా శక్తి యిరవై యోజనాల దూరం” అని విన్నవించాడు. గవయుడు ‘ముప్పది’ అన్నాడు. మరో పది యోజనాలు పెంచాడు శరభుడు. గంధమాదనుడు మరో పది పెంచి, ‘తన శక్తి యాభై యోజనాలు’ అన్నాడు. మైంధుడు మరో పది పెంచగా, ద్వివిదుడు గరిష్టంగా ‘యేడు పదులు సాగగలను’ అన్నాడు. ఆఖరుగా సుషేణుడు “యెనిమిది పదులు దాటగలను” అన్నాడు. అంగదుడు భల్లూకవీరుడు జాంబవంతుని వంక చూశాడు. “వయసులో వున్నప్పుడైతే యింత చర్చకు అవకాశమే యిచ్చేవాణ్ణి కాదు. విష్ణుమూర్తి

# భువికి దిగిన స్వర్గం

హనుమంతుడు వొళ్లంతా కళ్లు చేసుకుని, జానకి జాడకై చూస్తున్నాడు. లంకేశ్వరుని అంతఃపురంలో అడుగుపెట్టిన హనుమ శ్రద్ధగా గమనిస్తూ నడుస్తున్నాడు. జటాధారులు, స్వాధ్యాయ దీక్షలో వున్నవారు, బోడితలలవారు, జింకచర్మధారులు, పొట్టివాళ్లు, పొడుగువారు, మహాకాయులు, ఒంటికన్ను రాక్షసులు, వికృతముఖాలవారు, కారునలుపువారు యిలా ఎన్నోరకాల వాళ్ళున్నారు. వారిని గమనిస్తూ హనుమంతుడు ముందుకు నడుస్తున్నాడు. ఖడ్గధారులు, ధనుర్ధారిణులు, అగ్నికుండాయుధులు లాంటి రక్షకగణం అతిభద్రంగా కాపు కాస్తోంది. అంతఃపురం చుట్టూ సరోవరం వుంది. అది తెల్లని పద్మాలతో నేలకు దిగివచ్చిన నింగిలా వుంది. వీనుల విందైన వాద్య గాత్ర సంగీతం అక్కడక్కడ వినవస్తోంది. లంకేశ్వరుడి గజశాల నిండుగా వుంది. శరత్కాల మేఘాలవలె తెల్ల ఏనుగులు లెక్కకు మించి కనిపిస్తున్నాయి. వివిధ రకాలైన రథాలు వరుసక్రమంలో నిలబడి వున్నాయి. ఆ పక్కనే గుర్రపుశాల వుంది. వాటి సకిలింతలు యుద్ధరంగాన్ని గుర్తు చేస్తున్నాయి. వీటన్నిటినీ దాటి, లోపలకు నడిచాడు హనుమ.

రాత్రి పొద్దుపోయింది. పాపాలను నశింపచేసి, లోకానికి చల్లని వెన్నెలను ప్రసాదించే చంద్రుడు ఆకాశమధ్యానికి వచ్చాడు. దానితో సముద్రం కలవర పడింది. కెరటాలు మరింత యెగిసి పడుతున్నాయి. సమస్త భూమండలాన్ని చల్లని కాంతితో ప్రకాశింప చేసే సుధాకరుడు ఆలమందలో నందిలా, మందర పర్వతంపై లక్ష్మీదేవిలా, వెండి పంజరంలో రాయంచలా, మందరగిరిగుహలో సింహంలా, మదపుటేనుగు మీది మహావీరునిలా వెలిగిపోతున్నాడు. కళలు నిండని శశాంకుడు వాడికొమ్ముల వృషభరాజులా, బంగారు తొడుగులున్న దంతాలుగల గజేంద్రునిలా వున్నాడు.

లంకా నగరమంతా మత్తులో జోగుతున్నట్టుంది. కామవివశయై పరవశిస్తున్నట్టుంది. తంత్రీవాద్య సంగీత నేపథ్యంలో, వెన్నెల వెలుగులో మగలు మదవతులకు చేరువ అవుతున్నారు. అశ్వారూఢులై కొందరు నగరానికి కాపుగా తిరుగుతున్నారు. కొలువు పూర్తి చేసుకుని తమ నివాసాలు చేరిన రాక్షసవీరులు, ఆయుధాలను పక్కనపెట్టి, వొళ్లు విరుచుకుంటున్నారు. కొందరు మగువలు వచ్చిన తమ భర్తలను ఆదరంగా లోపలకు తీసుకువెళుతున్నారు. కొందరు యెదురుతెన్నులు చూస్తూ, నిట్టూరుస్తూ కన్పించారు. పానగోష్ఠిలో వుండే ఎన్నో వికార చేష్టలను హనుమంతుడు చూశాడు. ఆకాశంలో నక్షత్రాల వలె స్వచ్ఛంగా, సిగ్గులు వొలికిస్తూ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sri+Ramayanam**

* * *